# కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ వైద్యం



వివరాలు మెయిన్ పేజీల్లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శనివారం | 23 నవంబరు, 2024 | పేజీలు :7

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం

## * కలెక్టర్ బి. సత్యప్రసాద్



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** ప్రభుత్వపాఠశాల విద్యార్థులను అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు విద్యార్థులకు కార్పోరేట్ ప్రమాణాల స్థాయిలో నాణ్యమైన విద్యాభోధన అందించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆదేశించారు. జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండల కేంద్రంలో గల మహాత్మా జ్యోతిభాపూలే బిసి వెల్ఫేర్, జూనియర్(బాలికల) కళాశాలను శుక్రవారం కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కళాశాల తరగతి గదులను విద్యార్థులకు కల్పిస్తున్న మౌళిక సదుపాయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన మంచి భోజనం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో వసతులు, సదుపాయాలు సక్రమంగా ఉన్నాయా లేదా అని ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. స్టోర్ రూం వంటగదిని పరిశీలించారు. నాణ్యమైన కూరగాయలు, బియ్యం అందించాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. వారి వెంట ఆర్డీవో మధుసూధన్, మండల ప్రత్యేక అధికారి సాయిబాబా, తహశీల్దార్ వరదన్, ఎంపిడివో రామ్ రెడ్డి, ఎంఈవో జమున దేవి, మండల అధికారులు కళాశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు, పిల్లల సంక్షేమానికే శుక్రవారం సభ

- 3 నెలలకోసారి వైద్య పరీక్షలు తప్పనిసరి
- కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి

వివరాలు మెయిన్ పేజీల్లో...

# ధాన్యం డబ్బులు అందేలా చర్యలు

- 24 గంటల వ్యవధిలో ట్రక్ షీట్ జనరేట్ చేయాలి
- రామగిరిలో కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**ప్రజాపక్షం/రామగిరి:** రైతుల వద్ద నుంచి సేకరించిన ధాన్యానికి సంబంధించిన డబ్బులు సకాలంలో రైతులకు అదేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండలాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు.రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి కొనుగోలు చేసిన ధాన్యం రిజిస్టర్ లను పరిశీలించారు. కోనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులతో ఎన్ని ఎకరాలలో పంట సాగు చేశారు,ఎంత దిగుమతి వచ్చింది,కోనుగోలు కేంద్రాలకు పంట తెచ్చి ఎన్ని రోజులు అవుతుంది,తేమ శాతం ఎంత ఉంది, టార్పాలిన్ కవర్లు ఇస్తున్నారా మొదలగు వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో రైతులు ధాన్యం 24 గంటలు వ్యవధిలో ట్రక్ షీట్ జనరేట్ చేయాలని అన్నారు. రైతులకు ధాన్యం డబ్బులు సకాలంలో అందేలా చూడాలని అన్నారు. సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం ప్రత్యేకంగా క్వింటాళ్లకు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని, ఇది ప్రత్యేకంగా రైతుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని అన్నారు. ధాన్యం అమ్మే సమయంలో రైతులు సమర్పించిన బ్యాంకు ఖాతాల్లో బోనస్ డబ్బులు పడ్తాయని అన్నారు.మద్దతు ధర పై నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచామని అన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉంటూ పంటకు టార్పాలిన్ కవర్లు కప్పాలని కలెక్టర్ తెలిపారు. 17 శాతం తేమ రాగానే వడ్లకు కాంటా వేయాలని, కోనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఓపిఎంఎస్ లో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట రామగిరి మండల తహసిల్దార్ బోర్కరి రామచందర్ రావు, మంథని ఏడిఎం అంజలి, ఏపీఎం స్వరూప రాణి, మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఫోటో రామ

# ఆహార పదార్థాల నాణ్యతపై ప్రత్యేక దృష్టి

- విద్యా బోధనలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలి
- విద్యాలయాల ఆకస్మిక తనిఖీలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి**
రెసిడెన్షియల్ విద్యాలయాల్లో ఆహార పదార్థాల నాణ్యత పై ప్రత్యేక దృష్టి సారించి , విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించాలని ప్రిన్సిపాల్ లను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.



తంగళ్లపల్లి మండలం నేరెళ్ల లోని తెలంగాణ రెసిడెన్షియల్ విద్యాలయాన్ని కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా విద్యాలయం ఆవరణలో పరిశుభ్రత పనులు పరిశీలించారు. అనంతరం కిచెన్ లోకి వెళ్లి, కూరగాయలు, పండ్లు ఇతర పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. పలు కూరగాయలు, పండ్ల నాణ్యతపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తరగతి గదుల్లోకి వెళ్లారు. ఉపాధ్యాయురాలు పాఠాలు బోధిస్తుండగా పరిశీలించారు.అనంతరం విద్యార్థులను పలు అంశాలపై ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. వారి సందేహాలు నివృత్తి చేశారు. నర్సింహులపల్లి, తంగళ్లపల్లి లోని ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరుపై ఆరా తీశారు. ఉపాధ్యాయులు విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి మ్యాథ్స్, సైన్స్, ఇంగ్లీష్ అంశాల్లో నిష్ణాతులను చేయాలని సూచించారు. స్థానిక అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి, విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించారు. ఇక్కడ జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్, టీచర్లు పాల్గొన్నారు.

# రామ్ చరణ్ దీక్షా నియమాలు కించపరిచాడు

## * రాంచరణ్ చర్యలను ఖండించిన హిందుత్వ వాది గంగిశెట్టి రాజు

**ప్రజాపక్షం / హుజూరాబాద్ :** రామ్‌చరణ్ అయ్యప్ప మాలతో కడపలో ఉన్న దర్గాను దర్శించి హిందు ధర్మాన్ని అవమాన పర్చాడని, ఇందులో కుట్ర దాగుందని డబ్బులకు అమ్ముడుపోయి ఇలాంటి హేయమైన చర్యలకు పాల్పడుతున్నాడని హిందుత్వ వాది గంగిశెట్టి రాజు ఆరోపించారు. దీక్షా నియమం ప్రకారం మాల వేసుకున్న ఏ స్వామి అయినా సరే వారి సొంత కుటుంబ సభ్యులు చనిపోయిన దగ్గరికి లేక వారి సమాధుల వద్దకు మాల ధారణతో వెళ్లడం నిషేదం. అయ్యప్పకు మొకరిల్లి మాల విరమణ చేసి వెళ్లాలి. ఇలాంటి హిందు సాంప్రదాయాలను



కాలరాసి హిందూ ధర్మాన్ని కించపరిచే కుట్రలు జరుగుతున్నాయని అన్నారు. హిందు ధర్మం ఆచారాల ప్రకారం ఎక్కడ గుళ్లోకి కానీ, ఒక పుణ్యక్షేత్రాలకు వెళ్లేటప్పుడు ఇలాంటి బొందల దగ్గరికిపోయే సం స్కృతి లేదన్నారు. దీనికి రాంచరణ్ భేష రతుగా క్షమాపణ చెప్పి ముక్కు నేలకు రాయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఇకనుండి రాంచరణ్ సిని మాలు ఒక్కటికూడా చూడకుండా తా ము బహిష్కరిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.



## నూతన విద్యాధికారిగా బాధ్యతల స్వీకరణ



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :**నిర్మల్ జిల్లా నూతన విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన రామారావును ఎఐఎస్ఎఫ్ నిర్మల్ జిల్లా కరీంనగర్ కైలాస్ జిల్లా నాయకులు మహేష్ ప్రవీణ్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా కైలాస్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సరైన మధ్యాహ్న భోజనం అందించడం లేదని,పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు.రోజువారీగా ప్రభుత్వ పాఠశాలను తనిఖీ నిర్వహించి విద్యాబోధనపై సమీక్షించాలని అన్నారు.ఈ కార్యక్రమంలతో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు మహేష్ ప్రవీణ్ పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా లారీ పట్టివేత...




**ప్రజాపక్షం/మెట్ పల్లి:** ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న లారీని పోలీస్‌లు పట్టకున్నట్లు తెలిపారు, వారు తెలిపిన వివరాలు ప్రకారం పట్టణంలోని బస్ డిపో చౌరస్తా వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా తెల్లవారు జామున ఎలాంటి అనుమత పత్రాలు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న టిఎస్.18.టి.8019 గల లారీని పట్టుకున్నట్లు సిఐ. నిరంజన్ రెడి తెలిపారు. లారీ డ్రైవర్ దారవేణి భూమయ్య, అదుపులోకి తీసుకొని విచారించగా గత కొద్ది రోజుల నుండి కథలాపూర్ మండలం శివారులో నుండి ఎలాంటి అనుమతి లేకుండా నిజామాబాద్‌జిల్లా,పరిసర ప్రాంతాలకు ఎక్కవ ధరకు సరఫరా చేస్తున్నట్లు ఒప్పుకున్నాడు లారీ డ్రైవర్, ఓనర్ పై కేసు నమోదు చేసి మైనింగ్ అధికారులకు ఇసుకను అప్పజెప్పినట్లు వారు తెలిపారు. వారి వెంట ఎఎస్ఐ సత్తయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఒకరు మృతి

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓ డేడు గ్రామానికి చెందిన పోలం రాజయ్య (46) సంవత్సరాల గల వ్య క్తి గత కొద్ది నెలలు నుండి అనారోగ్యంతో బాధపడుతూ పలు ఆసుపత్రిలో వైద్య చికిత్సలు పొందినప్పటికీ జబ్బు తగ్గకపోగా శుక్రవారం ఇంటి వద్ద ఉన్న రాజయ్య పరిస్థితి విషమించి మృతి చెందినట్లు మృతుడి భార్య పోలం సమ్మక్క తెలిపారు. కాగా నిరుపేద కుటుంబానికి చెం దిన పోలం రాజయ్య కుటుంబాన్ని మాజీ ఎంపిటిసి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి పరామర్శించిమృతుడిఅంత్యక్రియలకుతన వంతుగాఆర్థికసహాయాన్నిఅందించి మృతుడికు టుంబాన్ని ఓదార్చారు. వారి వెంట బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# ఆసరా పెన్షన్ పెంపుదలకై వికలాంగుల నిరసన



**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆసరా పెన్షన్ పెంపుదల చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి విచ్చన తర్వాత వికలాంగులను విస్మరించారని వెంటనే వికలాంగులకు ఆరు వేల రూపాయల పెన్షన్ పెంచాలని డిమాండ్ చేస్తు వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. స్థానిక ఐబి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ కోర్ కమిటి కో ఛైర్మన్ పెద్దపల్లి సత్యనారాయణ ఈ నిరసనలో పాల్గొని మాట్లాడుతూ, కాంగ్రెస్ సర్కార్ అధికారం రాకముందు ఇచ్చిన మాట నిలబెట్టుకునేలా ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత వికలాంగులకు ఆరు వేల పెన్షన్, వితంతువులకు, వృద్దులకు నాలుగు వేల రూపాయల పెన్షన్ అందజేయాలని డిమాండ్ చేశారు. అలాగే వికలాంగుల ఉద్యోగులు భర్తీ చేయాలని ఇందిరమ్మ ఇళ్ళలో ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలని స్థానిక సంస్థల నుండి చట్టసభల వరకు రిజర్వేషన్ కల్పించాలని కోరారు. రానున్న గ్రామ పంచాయితీ ఎన్నికలలో వికలాంగులకు అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు బుర్ర మహేందర్, మేడపట్ల సతీష్, బివి అప్పారావు, రాచర్ల రాజయ్య, రామ శ్రీనివాస్, బండోజు నరేష్, ఎజాస్ ఇందూరి రమేష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ నుంచి పెన్షన్లు పెంపు...

### రైతు భరోసా అమలుకు సైతం కార్యాచరణ..

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి:**రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకుంటున్న దరిమిలా పెన్షన్లు పెంచి ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని డిసెంబర్‌లో అమలు చేయడానికి ముహుర్తం ఖరారు చేసినట్లు తెలుస్తోంది. తెలంగాణ కా ంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరి డిసెంబర్ 7 నాటికి ఏడాది పూర్తి కావస్తున్నా నేపథ్యంలో అన్ని వర్గాలు మెచ్చుకునే మరో రెండు సంక్షేమ పథకాలు అమలు చేయనున్నట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పింది. మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం, రూ. 500ల కే గ్యాస్ సిలిండర్ , 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ రూ., 2 లక్షల రైతు రుణ మాఫీని ప్రభుత్వం అమలు చేసింది. ఆసరా ఫించన్ రూ.2016 నుంచి రూ.4వేలు, వికలాంగుల ఫించన్ రూ. 3016 నుంచిరూ. 6 వేల వరకు పెంచి పంపిణీ చేయనుంది. ఈ రెండు సంక్షేమ పథకాలను అమలు చేసి వచ్చే ఏడాది సంక్రాంతి పండుగ వరకు పంచాయితీ ఎన్నికలకు అమలుకానున్నట్లు తెలుస్తోంది సర్పంచ్ ఎన్నికల ఏర్పాట్లలో అధికారులు నిమ్మగ్నమయ్యారు.

# మహిళా సాధికారత కోసమే వీ- హబ్



**ప్రజాపక్షం/రామగిరి:**మహిళా సాధికారత కోసమే వీ హబ్ తోడ్పాటు అందిస్తుందని వీ హబ్ ప్రతినిధులు అన్నారు. పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలో శుక్రవారం వీ హబ్ సభ్యులు పర్యటించి మినరల్ వాటర్ ప్లాంట్ మరియు పౌల్ట్రీ యూనిట్ ను పరిశీలించారు. మహిళా సంఘాల చే ఏర్పాటు చేసే చిన్న కుటీర పరిశ్రమలు వాటి ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించడం లాభసాటిగా మహిళలు వ్యాపారం చేయడానికి అవసరమైన శిక్షణ తదితరులు అంశాల గురించి వారు తెలియజేశారు. జిల్లాలోని స్వశక్తి మహిళ సంఘాలకు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా ఏర్పాటు చేసే వ్యాపారాలకు మంచి మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని అన్నారు. అలాగే తాము అందించే సహకారాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని పెద్దపల్లి జిల్లాలో మహిళా సాధికారిక దిశగా మనమంతా పని చేయాలని కోరారు. ఈ సందర్భంగా వీ హబ్ సభ్యులు ముఖ్య పోషకులు పళ్ళచోళ్ళ సీత ను ఏపీఎం శైలజ శాంతి శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వి హాబ్ పోషకులు జహీర్ అఖ్తర్ షేక్ , ముఖ్యం సంపాదకులు ఊహ సజ్జ ,సభ్యులు గురు ప్రసన్న, శ్రీరామ్ సాయిరాం మచ్చ,డిఆర్డిఏపిడిరవీందర్,పాల్గొన్నారు.

# ఆరోగ్యకేంద్రంలోనే ప్రసవాలు జరిగేలా చూడాలి..

### * రాజన్నసిరిసిల్లా వైద్యాధికారి వసంతరావు



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:**ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే ప్రసవాలు జరిగేలా చూడాలని రాజన్నసిరిసిల్లా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్యాధికారి వసంతరావు.ఉపవైద్యాధాకారి అంజిల అల్ఫెడ్ మండల వైద్యాధికారులకు సూచించారు.శుక్రవారం మండలంలోని బొప్పాపూర్ ఆయుష్మాన్ వైద్య ఆరోగ్యకేంద్రాన్ని నేషనల్ హెల్త్ ఫ్రోగ్రాంలో భాగంగా మాతశిశు సంరక్షణ,ఆయుశ్మాన్ భవ,నాన్‌కమ్యునల్ డిసిజెస్‌కు సంబంధించి సమావేశం నిర్వహించారు.మొదటి 84 రోజులలోపే గర్భవతిని వివరాలు నమోదుచేసి ఆసుపత్రిలో ఆరోగ్యపరీక్షలు చేయాలని అదేవిధంగా ప్రసవాలు జరిగేలా చూడాలన్నారు.హైరిస్కు ప్రగ్నెన్సి సంబంధించి రెగ్యులర్‌గా ప్రతి గర్భిణికి ఐరన్ ఫోలిక్ మాత్రలు అందేవిధంగా చూడాలన్నారు.అధికారుల వెంట ఎంసీహెచ్ కో అర్డినేటర్ బాలచందర్,ఎన్‌సీడి కోఆర్డినేటర్,సత్యనారయణ,ఇంచార్జ్ డాక్టర్ శ్రవంతి ,బాలయ్య, చిరంజీవి,వైద్యసిబ్బంది ఉన్నారు.

# ప్రపంచ కప్ స్కేటింగ్ ఫుట్‌బాల్ టోర్నికి నేత్ర

**ప్రజాపక్షం/బాన్సువాడ:**.జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు తల్లిదండ్రుల ప్రోత్సాహంతోపా టు కోచ్‌ల సహకారంతో ఎంతో మంది క్రీడాకారులు తమ కంటూ క్రీడల్లో రాణిస్తూ ప్రపంచస్తాయి పోటీలలో పాల్గొనడం వల్ల తమ గ్రామనికి కాకుండా రాష్ట్రానికి, దేశానికి మంచిపేరు ప్రఖ్యాతులు తీసుకువస్తున్నారు. అటువంటి కోవకే చెందిన బిచ్కుంద మండలంలోని శాంతాపూర్ గ్రామనికి చెందిన నాగరాజు వాణి దంపతుల పెద్ద కుమార్తె అయిన నేత్ర ఫుట్‌బాల్ స్కేటింగ్ క్రీడల్లోతన నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ ఈనెల 21 నుంచి 26 వరకు టర్కీ దేశంలో టోర్నిలో పాల్గొంటున్నారు. విద్యాభ్యాసం కొరకు హైదరాబాద్‌లో స్థిరపడి పిల్లల ఆలోచనలకు అనుగుణంగా తల్లిదండ్రులు వారి లక్ష్యాలకు అనుగుణంగా వారిని ముందుకు తీసుకువెళ్తూ చిన్నారుల విజయాల్లో పాలుపంచుకుంటున్నారు. నేత్ర క్రీడలతో పాటు చ దవులో కూడా నైపుణ్యం కనబరుస్తూ తన కంటూ ప్రత్యేకత చాటుకోవడం పట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో నేత్ర క్రీడారంగంలో మరింత రాణించి దేశానికి పేరుప్రఖ్యాతులు తీసుకురావాలని బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, క్రీడా అభిమానులు అభిప్రాయపడుతున్నారు.



## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

**ప్రజాపక్షం/నందిపేట్:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా సన్నాలకు బోనస్ ఇచ్చినందుకు శుక్రవారం అయిలాపూర్ సొసైటీ ఛైర్మన్, కాంగ్రెస్ నాయకులు పాలాభిసేకం చేశారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో సన్న వడ్లకు క్వింటాలుకు బోనస్‌గా రూ. 500 ఇస్తామని చెప్పిన సిఎం వెనక్కి తగ్గకుండా గురువారం నుంచి రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. ఇందుకుగాను శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుల చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో శ్రావన్, భిక్షపతి, శ్రీనివాస్, రాజు, నాగేశ్వర్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతల స్వీకరణ



**ప్రజాపక్షం/రామగిరి:**పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల రెవెన్యూ ఇనస్పెక్టర్ రాజకట్ల స్రవంతి శుక్రవారం పదవి బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన గౌతం పెద్దపెల్లి జిల్లా కలెక్టరేట్ కు బదిలీ అయ్యారు. దీంతో స్రవంతిని కమాన్ పూర్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులను జారీ చేశారు. దీంతో ఆమె శుక్రవారం జాయినింగ్ లెటర్ ను తహసిల్దార్ వాసంతి అందజేసి బాధ్యతలను స్వీకరించారు. అలాగే రామగిరి మండలంలో పని చేస్తున్న రెవెన్యూ ఇనస్పెక్టర్ నిహారిక పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## మందుబాబులకు జరిమానా

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :**మద్యం సేవించి వాహనాలు నడిపిన మందుబాబులకు పెద్దపల్లి న్యాయమూర్తి మంజుల తీర్పు నిచ్చారు. శుక్రవారం వాహనాల తనిఖీల్లో మద్యం సేవించి పట్టుబడ్డ మొత్తం 17 మందిని పెద్దపల్లి ట్రాఫిక్ పోలీసులు స్థానిక కోర్టులో హాజరు పరిచారు. వారిని విచారించిన న్యాయమూర్తి ఎన్.మంజుల 17 మందికి 20,400 వేల రూపాయల జరిమానా విధించారు. అయితే అత్యధికంగా మద్యం సేవించి వాహనం నడిపిన సుల్తానాబాద్ మండలం మంచిరామి గ్రామానికి చెందిన అవూల రమేష్ రూ.1000 రూపాయల జరిమానా తో పాటు సామాజిక సేవలో భాగంగా రెండు రోజులపాటు ట్రాఫిక్ విధులు నిర్వహించాలని తీర్పునిచ్చారు. శని, ఆదివారాల్లో రమేష్ ట్రాఫిక్ విధుల్లో ఉపయోగించుకోవాలని ట్రాఫిక్ పోలీసులను ఆదేశించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు.

## జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:**కరీంనగర్ క్రీడా పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ అండర్ 14 అండ్ 17 అథ్లెటిక్స్ పోటీల్లో సత్తాచాటారు. ఖమ్మం, హన్మకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో బుధవారం జరిగిన పోటీల్లో దీపిక, రేవతి, వైశాలి, జష్ణవి విజేతలుగా నిలిచి లక్నోలో ఈ నెల 26 నుంచి 30 వరకు జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎస్‌జిఎఫ్ రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలలో నెల్లి అనిహా శ్రీ కాంస్య పతకం సాధించి రాజ్‌కోట్‌లో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని జిల్లా కలెక్టర్ అభినందిస్తూ జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించాని సూచించారు. జాతీయస్థాయి పోటీలకు వెళ్లే పిల్లలను మరింత ఉత్తేజపరిచేందుకు కలెక్టర్ లగేజ్ బ్యాగ్‌లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ శ్రీనివాస్‌గౌడ్, అథ్లెటిక్ కోచ్ పవన్, స్విమ్మింగ్ కోచ్ చంద్రశేఖర్, ఇతర కోచ్‌లు పాల్గొన్నారు.

## తండ్రిపై తనయుని దాడి

**ప్రజాపక్షం/శంకరపట్నం:**ఆస్తికోసం తండ్రిపై తనయుడు దాడి చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శంకరపట్నం మండలం అరకండ్ల గ్రామానికి చెందిన చిగురు కనకయ్య, కనకలక్ష్మి లకు ఇద్దరు కొడుకులు, నలుగురు కూతుర్లు ఉన్నారు. కొడుకులకు భూములు కొన్నేళ్ల క్రితం పంచి ఇచ్చారు. మూడు ఎకరాల భూమిని కనకయ్య కనకలక్ష్మి లు పోషణ కోసం వ్యవసాయ భూమిని ఉంచుకున్నారు. ఈ భూమి కోసం చిన్న కొడుకు మహేష్ గురువారం తండ్రితో గొడవపడ్డాడు. గొడవ పడి తండ్రిపై విచక్షణ రహితంగా కర్రతో దాడి చేయడంతో తీవ్రగాయాలు అయ్యాయి. తీవ్ర గాయాలైన కనకయ్యను కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. శుక్రవారం కనకయ్య భార్య కనకలక్ష్మి కేశవపట్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ప్రజాపక్షం/ జైనూర్:**జైనూర్ మండలంలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఎఇ సాయికృష్ణ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో మాట్లాడుతూ 33 కేవిలైన్‌కు సంబంధించిన మరమ్మతు పనుల కారణంగా జైనూర్, సిర్పూర్ (యు) సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం రుగుతుందని తెలిపారు. ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు గమనించిసహకరించాలనిఆయన కోరారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం



✻ తహసీల్దార్ కృష్ణ చైతన్య

**ప్రజాపక్షం/ధర్మపురి:**వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రతి రోజు మెను ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని తహశీల్దార్ కృష్ణ చైతన్య, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌లు తెలిపారు. ధర్మపురిలోని ఎస్‌సి, బిసి రెసిడెన్షియల్ వసతి గృహాన్ని శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. వసతి గృహంలో విద్యార్థులకు అందిస్తున్న భోజన సామాగ్రిని, సరుకులను పరిశీలించారు. ముందుగా ప్రతి రోజు అందిస్తున్న మెనును రికార్డుల్లో పరిశీలించారు. వసతి గృహ పరిసరాలను అపరిశుభ్రంగా ఉంచడంతో పాటు వేడి వేడి ఆహార పదార్థాలను అందించాలని వసతి గృహం వార్డెన్ సుధాకర్‌కు సూచించారు. ముఖ్యంగా తాగునీరు విషయంలో కడు జాగ్రత్తలు తీసుకోవాని మినరల్ వాటర్‌ను అందించాలని సమయ పాలన పాటించాలని అన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సానిటేషన్ ఇన్స్పెక్టర్

# సిఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

**ప్రజాపక్షం/బోధన్:**కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేరుస్తున్నారని ఏఐయూడబ్ల్యుసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొడాలి సురేష్ అన్నారు. కోటగిరి మండలం రాంపూర్ గ్రామంలో ఏఐయూడబ్ల్యుసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొడాలి సురేష్ రైతుల ఆధ్వర్యంలో శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు 500రూపాయాల బోనస్ ఇస్తామని కాంగ్రెస్ పారక్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు. రైతులకు 500రూపాయాల బోనస్ చెల్లించడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కృష్ణ, ఉపాధ్యక్షులు సాయిలు, సంతోష్, సుభాష్, వినోద్,



కాశీరాం, సంజు గ్రామ రైతులు పాల్గొన్నారు.



**ఎడపల్లి :**ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్మిన సన్నాలకు బోనస్ ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రటించింది. ఈ మేరకు రైతుల ఖాతాల్లో గత నాలుగు రోజుల నుంచి ఆ సొమ్ము జమ అవుతుండటంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎడపల్లి మండలంలోని పోచారం గ్రామంలో 25 మంది రైతుల ఖాతాల్లో గురువారం బోనస్ డబ్బులు క్వింటాల్ కు రూ. 500 చొప్పున జమయ్యాయి. దీంతో శుక్రవారం గ్రామ కాంగ్రెస్ శ్రేణులు, రైతులు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, సీంఎ రేవంత్ రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం నిర్వహించి బాణాసంచ కాల్చి, స్వీట్లు పంచుకొని సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ధూపల్లి సొసైటీ డైరెక్టర్ నీరడి రవి కుమార్, జక్కు చిట్టి బాబు, గోవింద్ రెడ్డి, కట్ట లక్ష్మ ణ్, కోలా విజయ్, చందర్, బజానోళ్ల గంగారాం, సుంకరి సుందర్శన్, జక్కు రాజకుమార్, దండెం సాయిలు, కట్ట చిన్న లాస్మయ్య, బెజ్జంకి కొమురయ్య, వాయు కుమార్, కట్ట సుదర్శన్, తాడేం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## చిట్టి పొట్టిపై రైతులకి క్షేత్ర ప్రదర్శన..



**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్:**ఖానాపూర్ మండలంలో సారంగాపూర్ గ్రామంలో జీరేక్స్ సీడ్స్ కంపెనీ ఆధ్వర్యంలో చిట్టి పొట్టి సన్న రకం పై క్షేత్ర ప్రదర్శన జరిగింది.ఈ కార్యక్రమంలో రైతులు పెద్ద సంఖ్యలో హాజరై, ఈ సన్న రకం ప్రత్యేకతలను పరిశీలించారు.వానలకు తట్టుకుని నిలబడుతుంది.రోగనిరోధకత రకరకాల రోగాలను తట్టుకుని పంటకు రక్షణ అందిస్తుంది.అధిక దిగుబడి ఇతర రకాల కంటే ఈ విత్తనం అధిక దిగుబడిని ఇస్తుంది.తక్కువ ఎత్తు కారణంగా యంత్రసహాయంతో పంటను సులభంగా కోయవచ్చు క్షేత్ర ప్రదర్శనకు హాజరైన రైతులు ఈ రకాన్ని నిశితంగా పరిశీలించి దానిని మంచి రకం అని ప్రశంసించారు.పంట దిగుబడితో పాటు నాణ్యత కూడా మెరుగ్గా ఉంటుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఎ.ఎస్.యం రాజశేఖర్,ఫీల్డ్ స్టాఫ్ కరుణాకర్,అమృత సీడ్స్,పెస్టిసైడ్స్ డీలర్ మారుతి గౌడ్ పాల్గొని రైతులకు పంటల సాగులో ఉపయోగపడే పద్ధతులపై సూచనలు అందిచారు.రైతుల ప్రగతి లక్ష్యంగా జీనేక్స్ సీడ్స్ నూతన సాంకేతికతను వినియోగంలోకి తీసుకురావడమే కాకుండా,అధిక దిగుబడులు సాధించేందుకు రైతులకు మార్గనిర్దేశం చేస్తోంది.ఈ రకం రైతుల ఆదాయాన్ని పెంచడంతో కీలక పాత్ర పోషిస్తుందని అధికారులు పేర్కొన్నారు.రైతులు మాట్లాడుతూ చిట్టి పొట్టి రకం పంట సాగు చేయడం వల్ల పెట్టుబడికి తగ్గ ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయి.తక్కువ ఎత్తు పంటగా ఉండటం వల్ల వర్షాలు,తుపానులకు ధైర్యంగా నిలబడుతుంది.ఇది మాకు ఎంతో మేలు చేస్తుందని ఆశిస్తున్నాం అని రైతులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతుల నుంచి విశేష స్పందన వచ్చిందని తెలిపారు.

## ప్రమాద భీమా వర్తింపుకై వేతన ఖాతాలు




**ప్రజాపక్షం/రామగిరి:** రామగుండం3, ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్టర్ల ఉద్యోగులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించేందుకు సింగరేణి సంస్థ యాజమాన్యం, హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు మధ్య కుదిరిన ఒప్పందం మేరకు కాంట్రాక్టర్లందరూ తమ వద్ద పని చేస్తున్న ఉద్యోగులచే హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకులో వేతన ఖాతాలు తెరిపించి, ఆ ఉద్యోగుల నెలసరి వేతనాలు ఆ ఖాతాలలో జమ చేయాలని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు కోరారు. శుక్రవారం జి.యం. కార్యాలయంలో సంబంధిత కాంట్రాక్టర్లు, విభాగాధిపతులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టర్ల ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం ప్రత్యేక కృషితో ఆ బ్యాంకుతో ఒప్పందం చేసుకోవడం జరిగిందని, కావున సంబంధిత ఉద్యోగులకు ప్రమాద బీమాపై అవగాహన కల్పించి, వారితో వేతన ఖాతాలు తెరిపించాలని అన్నారు. సమావేశంలో పాల్గొన్న వివిధ కాంట్రాక్టర్లు లేవనెత్తిన సమస్యలను ఆ బ్యాంకు ప్రతినిధి రాజు దేవరాయ దృష్టికి తీసుకెళ్లగా, వారు స్పందించి సంబంధిత బ్యాంకు అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా కాంట్రాక్టర్లు వారి కరెంటు అకౌంట్లు, ఉద్యోగుల వేతన ఖాతాలు సులభతర పద్ధతిలో తెరిపించేలా హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు సిబ్బంది సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో ఫైనాన్స్ విభాగాధిపతి పి.శ్రీనివాసులు, ఏరియా ఇంజనీర్ వై.విజయశేఖరబాబు, ఎస్వోటుజియం జి.రఘుపతి, ప్రాజెక్ట్ అధికారులు వెంకటరమణ, రాజశేఖర్, విభాగాధిపతులు రాజేంద్రకుమార్, కాశీవిశ్వేశ్వరరావు, సుదర్శనం, శర్వణన్, ధూప్ సింగ్, అధికారులు రాజేంద్రప్రసాద్, గుర్రం శ్రీహరి, సునీల్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్పికి ఘన సన్మానం...



**ప్రజాపక్షం/మెట్‌పల్లి:** నూతన డిఎస్పిగా భాధ్యతలు స్వీ కరించిన అడ్లూరి రాములు, మెట్ పల్లి సబ్ డివిజన్ కా ర్యాలయంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు ఖుతుబోద్దీన్ పాషా, శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గోన్నారు.

## ఎమ్మెల్సీ కవితను కలిసిన దాసరి ఉష



**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** పెద్దపల్లి భారత రాష్ట్ర సమితి నియోజకవర్గ నాయకురాలు దాసరి ఉష జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను హైదరాబాద్ లోని బంజారాహిల్స్ లో గల కవిత నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.కవిత యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నట్టు దాసరి ఉష పేర్కొన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో పార్టీ స్థితిగతులపై అడిగి తెలుసుకున్నట్లు దాసరి ఉష తెలిపారు. దాసరి ఉష తోపాటు పలువురుమహిళా నాయకురాలు ఎమ్మెల్సీ కవితలు కలిశారు.

## ఎమ్మెల్యే పరామర్శ



**ప్రజాపక్షం/నిజాంసాగర్:**నిజాంసాగర్ మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకుడు సాయిలు భార్య గత కొన్ని రోజుల క్రీతం అనారోగ్యంతో మృతిచెందింది. దీంతో వారి కుటుంబాన్ని పరామర్శించి అనంతరం అదే గ్రామానికి చెందిన విఠల్ అనే యువకుడు ఈ మధ్యకాలంలో రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై ఇంటివద్దే చికిత్స పొందుతున్నాడు. వారి ఇంటికి వెళ్ళి ఆయన ఆరోగ్య పరిస్థితిని ఆరాతీశారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## గెజిటెడ్ అధికారుల కమిటీ ఏక్రగీవ ఎన్నిక

**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్:**జిల్లా గెజిటెడ్ అధికారుల జిల్లా కమిటి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం కేంద్రంలో నిర్వహించి జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం కమిటి ఎన్నికల అధికారిగా వ్యవహరించిన తెలంగాణ గెజిటెడ్ అధికారుల సెంట్రల్ అసోసియేషన్‌హైదరాబాద్ సంయుక్త కార్యదర్శి ఎ. పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులుగా డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, అసోసియేట్ అధ్యక్షులుగా వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా.ఎం. విజయ్, ఉపాధ్యాక్షులుగా నాయక్ తహసీల్దార్ జాదవ్ జితేందర్, కౌటాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి కోట ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ మహిళగా ఖజానా శాఖ ఉప అధికారి జి. భానుమతి, కార్యదర్శిగా నాయబ్ తహసీల్దార్ జి. భానుమతి, కార్యదర్శిగా నాయబ్ తహసీల్దార్ ఎస్. పోచయ్యతో పాటు మొత్తం 15 మందితో కూడిన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు తెలిపారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా సుధాకర్

**ప్రజాపక్షం/సైదాపూర్:**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా వెన్కెపల్లి గ్రామానికి చెందిన దొంత సుధాకర్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చైర్మన్‌గా దొంత సుధాకర్, వైస్ చైర్మన్‌గా నాదెండ్ల రాజకుమార్, మెంబర్లుగా నెల్లి సదానందం, ఎండి చోటేమియా, గోపాల్‌రెడ్డి, సమ్మయ్య, పెద్ది తిరుపతి, బైరి రాజు, రాజయ్య, మద్దూరి రజిత, ఎర్రల శ్రీనివాస్, తాళ్లపల్లి వెంకటేశం, రాజశేఖర్, చైర్మన్ పిఏసిఎస్, వై.సైదాపూర్, జిల్లా మార్కెటింగ్ అధికారి, ఏడిఏ హుజురాబాద్, పంచాయతీ ప్రత్యేకాధికారి వెంకటేశర్లపల్లిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. నూతన కమిటీ నియామకానికి కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు చైర్మన్ సుధాకర్, కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. పలువురు నాయకులు, అధికారులు పాలకవర్గాన్ని సన్మానించారు.

## పాఠశాలను తనిఖీ చేసిన తహసీల్దార్

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:**జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని కస్తుర్బా పాఠశాలను శుక్రవారం తహసీల్దార్ జి. ప్రసాద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో కలియతిరిగి పరిశీలించారు. బాత్‌రూంలు హాళ్లు, కిచెన్ రూములలో శుభ్రంగా ఉంచాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కస్తుర్భాలో గుర్తించిన సమస్యలను జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపుతామని తహసీల్దార్ తెలిపారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్‌గా తిరుపతిరెడ్డి



ప్రజాపక్షం/చిగురుమామిడిఃసిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా చిగురు మామిడి మండల పరిధి లోని సుందరగిరి గ్రామా నికి చెందిన చిగురుమా మిడి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కంది తిరుప తిరెడ్డి శుక్రవారం నియమితులయ్యారు. రైతుల పట్ల మంచి అవగాహన కలిగి ఉన్న వ్యక్తిగా మండలంలో గుర్తింపు ఉంది. తిరు పతి రెడ్డి చైర్మన్‌గా నియమితులైన సంధ ర్భంగా మం దలంలోని రైతాంగం హర్షం వ్యక్తం చేశారు.

## మెప్మా పిడికి సన్మానం

ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్ఃమెప్మా పిడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన వేణుమాదవరె డ్డిని టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీని వాసరెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూల బొకేతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఆయన అంతకుముందు సటేడ్ ఆడిట్ డిపార్ట్మెం ట్‌లో డిప్యూటీ డైరెక్టర్‌గా, రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్‌గా పనిచేసి మెప్మా పిడిగా బాధ్య తలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయ కులు సంగెం లక్ష్మణ్‌రావు, ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, గంగాధర రమేష్, రాజేశ్వర్ రావు, సర్దార్ హర్మిందర్‌సింగ్, రాజేష్ భర ద్వాజ్, నేరెళ్ల కిషన్, సిహెచ్ జోయల్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు రామస్వామి, శంకర్, సచిత్, చిరంజీవి ఉద్యోగులున్నారు.

## కెడిసిసి బ్యాంకులో డిపాజిట్ చేయండి

బ్యాంక్ మేనేజర్ ఎల్.గాంధీ నాయక్



ప్రజాపక్షం /రామగిరి ః కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లి. లో డిపాజిట్లు పై అత్యధిక వడ్డీ రేట్లను ఖాతాదారులు సద్విని యోగం చేసుకోగలరని సెంటినరి కాలనీ (ర త్నాపూర్) బ్యాంక్ మేనేజర్ ఎల్.గాంధీ నాయక్ కోరారు. రామగిరి మండలం ఆది వారంపేట గ్రామములో ఇంటింటికి వెళ్ళి ఫిక్సడ్ డిపాజిట్లు పై వస్తున్న వడ్డీ శాతం గురించి అవగాహన ఆయన కలిపించారు. సీనియర్ సిటిజన్ లకు 8.10 శాతం, 7.6%. వడ్డీ బ్యాంకు కల్పిస్తున్నట్లు తెలియ చేశారు. బ్యాంకు యందు లాకర్ సౌకర్యం, బంగారు ఆభరణముల పైన 5000/ గ్రా ముకు ఋణమును, గృహనిర్మాణ రు ణ o,కొనుగోలు కొరకు రుణం, విద్యా ఋణ ములు, వ్యవసాయ ఋణములు, వ్యవ సాయేతర ఋణములు ఈ బ్యాంక్ ద్వారా ఇవానున్నట్లు ఆయనకి వివరించారు.ఖాతా దారులందరూ ఫోన్ పే గూగుల్ పే కే డి సి సి అప్లికేషన్ సద్వినియోగం చేసుకోగలరని ఆయన కోరారు. వినియోగదారులు బ్యాంకు సమయంలో ఈ సెల్ నెంబర్: 9121014904 కు ఫోన్ చేస్తే అన్ని వివ రాలు అందించబడతాయి అన్నారు.

# అన్ని మతాలకు సమాన గౌరవం

✻ ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్



ప్రజాపక్షం / ధర్మపురి ః ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృ త్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని మతాలను వారి విశ్వాసాలను గౌరవిస్తుందని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా ధర్మపురి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యంలో శుక్రవారం నియోజకవర్గంలోని చర్చీల అభివృద్ధి పనుల కోసం 34 చర్చిలకు రూ.లు రెండేసి లక్షలు మైనార్టీ వెల్ఫేర్ నిధులు రూ.లు 68 లక్షల వర్క్ ఆర్డర్లను పాస్టర్లకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో చర్చిలకు జీవో జారీ చేసి పనులు చేయక తిరిగి ప్రభుత్వా నికి వెళ్లిన సదరు నిధులు జిల్లా కలెక్టర్ సంబంధిత అధికా రులతో మాట్లాడి వాటిని వెనక్కి తీసుకొచ్చి నేడు రూ.లు 68 లక్షల నిధులను పాస్టర్లకు పంపిణీ జరిపినట్లు ఆయన తెలిపారు. 2022 లో నాటి ప్రభుత్వం జీవో 75 ద్వారా 47 చర్చిలకు రూ.లు 96.5 లక్షల మంజూరు చేయగా కొన్ని చర్చీలకు మాత్రమే పనులు పూర్తికాగా మిగిలిన వాటికి నేడు అనుమతులు ఇచ్చినట్లు అడ్లూరి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల శ్రేయస్సు కోరుతూ ముందుకు సాగుతుందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ లను తప్పక పూర్తి చేస్తామని అలాగే మరెన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై భగవంతుని ఆశీస్సులు ఉండాలని కోరుకుంటు న్నట్లు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్ర మంలో నియోజకవర్గ పరిధిలోని పాస్టర్లు, కాంగ్రెస్ పార్టీ ధర్మపురి, వెల్గటూర్ మండల అధ్యక్షులు సంగనబట్ల దినేష్, శైలేందర్ రెడ్డి, జైస్ కిరణ్, సుముఖ్, జక్కు రవీం దర్, రాందేని మొగిలి, ఆశెట్టి శ్రీనివాస్, వొజ్జల లక్ష్మణ్, గాజు సాగర్ పాల్గొన్నారు.

**గంగపుత్రుల వినతి పత్రం**ధర్మపురి పట్టణానికి చెందిన గంగపుత్రులు శుక్రవారం ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమా ర్‌ను కలుసుకుని వినతి పత్రం సమర్పించారు. గోదావరి నది ఒడ్డున నూతనంగా నిర్మిస్తున్న గంగమ్మ తల్లి దేవా లయం మిగులు పనులు పూర్తయ్యేలా చూడాలని అదేవి ధంగా ఫిషరీస్‌కు సంబంధించిన అధికారులు అందుబా టులో ఉండే విధంగా ఆదేశించాలని కోరుతూ ఎమ్మెల్యే అడ్లూరికి విన్నవించారు.

## యూనివర్సిటీ భూములను రక్షించండి ః పిడిఎస్‌యు వినతి

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి ఃతెలంగాణ యూనివ ర్సిటీ భూములను రక్షించండని కర్క గణేష్ అన్నారు. శుక్ర వారం కబ్జా అయినా టియు భూములను స్వాధీనం చేసు కుని కబ్జాదారుల నుండి రక్షించాలని, యూనివర్సిటీ చుట్టూరా ప్రహరీ గోడ నిర్మించటకై తగు చర్యలు తీసుకో వాలని పీడీఎస్‌యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో అదనపు కలెక్టరకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పీడీ ఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లా డుతూ విద్యార్థులు, విద్యార్థి సంఘాలు ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు 2006 లో ఐక్యంగా పోరాడితే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం డిచ్‌పల్లిలో తెలంగాణ యూనివర్సిటీని ఏర్పాటు చేసిందన్నారు. 574 ఎకరాల భూములను అప్పటి ప్రభుత్వం యూనివర్సిటీకి కేటాయించారన్నారు. టియు భూముల్లో 54 ఎకరాలను తమ స్వంత భూమి లను కొంతమంది రియల్‌ఎస్టేట్ వ్యాపారులకు వత్తాసు పలి కిన తహసీల్దార్ రవికుమార్‌ను సస్పెండ్ చేశారన్నారు. ఈ భూములను దక్కించుకోవాలని రియల్‌ఎస్టేట్స్ వ్యాపారులు కోర్టుకు వెళితే కోర్టు సైతం తెలంగాణ యూనివర్సిటీకి అనుకూలంగా తీర్పునిచ్చిందని గుర్తు చేశారు. కానీ ఈ 54 ఎకరాల టియు భూమిని రియల్‌ఎస్టేట్ వ్యాపారుల, కబ్జాదా రుల నుండి కాపాడి పూర్తిస్థాయిలో టియుకు అప్పగించా లని కోరారు. ఈ కేసులో ప్రభుత్వం వెంటనే జోక్యం చేసు కుని యూనివర్సిటీ భూమిని పరిరక్షించేలా తగు చర్యలు తీసుకోవాలని ఇందుకు జిల్లా కలెక్టర్‌గా బాధ్యత తీసుకోవా లని కోరారు. అదేవిధంగా భూమిని స్వాధీనపర్చుకుని యూనివర్సిటీ చుట్టూరా ప్రహరీగోడ నిర్మించేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పీడీఎ స్‌యు నాయకులు తరుణ్, మహేష్, సృజన్ పాల్గొన్నారు.

## స్కౌట్స్ అండ్ గైడ్స్ మినీ జంబోరిలో విద్యార్థినులకు ప్రశంసా పత్రాలు



ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ ః ది భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ డైమండ్ జూబ్లీ వేడుకలలో భాగంగా తెలంగాణ స్టేట్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్, హైదరాబాద్ వారి ఆధ్వ ర్యంలో ఈ నెల 9 వ తేది నుండి 11 వ తేది వరకు హైద రాబాద్ లో నిర్వహించిన స్టేట్ మినీ జంబోరీ లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యా నికేతన్ కి చెందిన 9 వ తర గతి విద్యార్థినులు గైడ్స్ చంద్రకారి లయవర్షిని, పాలవేని విష్ణుప్రియ లు పాల్గొని ప్రశంసా పత్రాలు పొందినట్లు గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల్లో బాల్యం నుండే సేవా గుణాన్ని, దేశ భక్తిని పెంపొందించాలనే ఒక మంచి ఆశయంతో మా పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మేము ఆశించిన దాని కన్నా ఎక్కువ సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు స్కౌట్స్ అండ్ గైడ్స్ గా తమ పేర్లను నమోదు చేసుకొని పలు సంద ర్భాలలో తమ సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రశంసా పత్రాలు సాధించిన ఇరువురు గైడ్స్ ని, గైడ్ కెప్టెన్ స్రవంతి లను పెద్దపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. ప్రవీణ్ కుమార్ అభినందించి, వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మన సంస్కృతిని కాపాడుకోవాలి

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిఃప్రపంచంలో భారతదేశ సంస్కృతి, సాంప్రదాయ, ఆచార వ్యవహారాలకు ప్రత్యేక గుర్తింపు ఉందని, దాని విశిష్టతను చాటి చెబుతూ భావిత రాలకు అందజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని కార్తీక దీపోత్సవ సమితి అధ్యక్షుడు, బిజెపి సీనియర్ నాయకులు పి.సుగుణాకర్‌రావు తెలిపారు. మన సాంప్రదాయాలలో కార్తీక మాసానికి చాలా విశిష్టతమైనదని తెలిపారు. శివకేశ వులు ఇరువురిని ఆరాధించే ఈ కార్తీక మాసం విశిష్టత ప్రత్యేకత గలదన్నారు. కార్తీకమాసంలో దీపారాధన, దీపో త్సవం ద్వారా చీకటిని తొలగించి వెలుగుని నింపినట్లు సమాజంలోని చెడును తొలగించి మంచిని ప్రోత్సహించు టయే దీపోత్సవ లక్ష్యమని తెలిపారు. ప్రతి పండుగ, ఆచారం మానవాళి హితం కొరకు మన పూర్వీకులు ప్రారంభించారని, అలాంటి వారసత్వాన్ని మన భావిత రాల వారికి అందజేయాలని తెలిపారు. కరీంనగర్ నగరం లోని గత మూడు సంవత్సరాలుగా ఆధ్యాత్మిక భావనతో మన సాంస్కృతిక సాంప్రదాయ వైభవాన్ని తెలియపరిచే ఉద్దేశ్యంతో కార్తీక దీపోత్సవ సమితి ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల 26న సాయంత్రం 6 గంటల నుంచి కరీంనగర్‌లోని గాంధీ రోడ్‌లో గల టిటిడి కళ్యాణ మండపంలో బ్రహ్మశ్రీ పురాణం మహేశ్వర శర్మ నిర్వహణలో కార్తీక దీపోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సంధర్భంగా మహిళలు, పుర ప్రముఖులు, ఆధ్యాత్మిక చింతకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్తీక దీపోత్సవ సమితి వ్యవస్థాపక సభ్యులు గంప జగన్, దుర్గం మారుతి, హరికుమార్ గౌడ్, బేతిమహేందర్ రెడ్డి, తాడూరి బ్రహ్మం, జెడి భగవాన్, పసుల మహిపాల్, బాగ్య, శైలజ తదితరులున్నారు.

## ఎల్‌ఒసి అందజేసిన ప్రభుత్వ విప్



ప్రజాపక్షం / గొల్లపల్లి ః జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండలం శ్రీరాముల పల్లి గ్రామానికి చెందిన గూడూరి సరోజన అనారో గ్యంతో బాధపడుతూ చికిత్స చేసుకునే పరిస్థితిలో లేకపోవడం వలన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు విషయం తెలుపగా, వారి పరిస్థితిని అర్థం చేసుకుని వైద్య ఖర్చుల కోసం 90వేల రూ.ల ఎల్ఓసి మంజూరు చేయించి ధర్మపురిలోని క్యాంప్ కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కిష్టంపేట రమేష్ రెడ్డి, రామ్ చరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ధర్మజాగరణ రథయాత్ర

ప్రజాపక్షం / గొల్లపల్లి ః హిందు సనాతన ధర్మం కోసం పాటుప డాలని విశ్వహిందు పరిషత, భజరంగ్‌దళ్ మండల నాయకులు తెలిపారు. జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ధర్మజాగరణ రథయాత్ర కార్యక్రమం విశ్వహిందు పరి షత్ భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా విశ్వహిందు పరిషత్ మండల అధ్యక్షులు కుంభర్పర్ అరుణ్ మాట్లాడుతూ పెరుగుతున్న ఈ హిందు సమా జంలో మతమార్పిడిలు చాలా చోట్ల జరుగుతున్నాయని, కొందరు అన్యమతస్థులు హిందువులలో కొన్ని బలహీన వర్గాలను ఆసరా చేసుకుని వారికి ఏదో విధంగా మాయ మాటలు చెప్పి వాళ్ల మతం లోకి మార్పిడిలు చేసుకుంటున్నారని అలాంటి వారికి తగిన బుద్ది చెప్పాలని ఇకపై ఎలాంటి మతమార్పిడులు జరగకుండా ఉండే దుకే హిందు చైతన్య రథయాత్ర యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ప్రతి గ్రామంలో ప్రతి ఒక్క హిందువు చైతన్యం కావాలని హిందువులం దరూ ఒక్కటనేని చాటి చెప్పాలని కుల మత లింగ విభేధాలు ఎలాంటివి లేకుండా మనమంతా హిందువులం అని చాటి చెప్పా లని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోరక్షక్ జిల్లా ప్రముఖ్ ఆదెపు నరేష్, విహెచ్‌పి పట్టన అధ్యక్షులు అంకం సతీష్, విహెచ్ ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకటేష్, మండల సంయోజక్ అధ్యక్షులు జంగిలి సత్యం, అజయ్, రాహుల్, లక్ష్మణ్, నరేష్ పాల్గొన్నారు.

## భగీరథ పైప్‌లైన్ లీకేజీ సమస్య పరిష్కరించాలని వినతి

ప్రజాపక్షం/ఎడపల్లిఃఎడపల్లి మండల కేంద్రంలో పదోవ వార్డులో నీటి ట్యాంక్ వద్ద భగీరథ పైప్‌లైన్ లీకేజీ సమస్యను పరిష్కరించా లని కోరుతూ శుక్రవారం గ్రామ మాజీ వార్డు సభ్యుడు పురం శేఖర్ ఎంపీవో కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ గత ఐదు నెలలుగా పదోవ వార్డులో నీటి ట్యాంకు వద్ద భగీరథ నీటి సప్లై పైప్‌లైన్ లీకేజీ ఏర్పడిందని, దీనిపై పలు మార్లు భగీరథ అధికారులకు విన్నవించినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. భగీరథ అధికారుల నిర్లక్ష్యం కారణంగా భగీరథ నీరు వృధాగా పోతుందని తమ కాలనీలో ఐదు నెలలుగా మంచి నీటి కొరత ఏర్పడుతుందని అన్నారు. భగీరథ అధికారుల నిర్లక్ష్య వైఖరి వల్లనే సమస్య పరిష్కారం కావడం లేదని, దీంతో ఎంపీవోకు వినతి పత్రం అందచేయడం జరిగిందన్నారు.

## వర్గీకరణతో విభేదాలకు యత్నం

ప్రజాపక్షం/ఖానాపూర్ ఃఖానాపూర్ పట్టణంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో శుక్రవారం రోజున ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది.మొదటిగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం ఏర్పాటు చేసి నటువంటి అంబేద్కర్ నీలి జెండాను ఆవిష్కరించారు.ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో ఎస్సీ వర్గీకరణ కమిటీ నాయకులు మాట్లాడుతూ మాల,నేతకని,గోసంగి ఉపకు లాల జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించి. మాల ,గోసంగి,నేతకాని కులాలు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని కాబట్టి వర్గీకరణ అవసరం లేదన్నారు.రాజకీయ స్వభావం కోసం కొన్ని పార్టీలు దళితులను విభజించాలని చూస్తున్నయి కాబట్టి వాటికి మాల ఉప కులాలు తగిన గుణపాఠం చెబుతాయని తెలియ జేయడమైనది,జనాభా ప్రాతిపదికను రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మేసు చిన్న రాజన్న,నారా యణ,మద్దెల భూమన్న,మద్దెల రాజన్న,మేసు గంగన్న, చిన్న య్య,పంబాల శంకర్,మద్దెల శంకర్,రామచందర్ సీనియర్ నాయ కులు ద్యావతి రాజేశ్వర్,నేత శ్యామ్, పాల్గొన్నారు.

## ఎస్ఐగా మహేందర్ బాధ్యతల స్వీకరణ



ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్ :కాగజ్‌నగర్ మండలం ఈస్‌గాం ఎస్ఐగా మహేందర్ శుక్రవారం నూతనంగా బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎస్ఐగా పని చేసిన రామన్‌కుమార్ బదిలీ కావడంతో కాగజ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహించిన ఎస్ఐ మహేందర్ ఈస్‌గాం పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మహేందర్ మాట్లాడుతూ ఈస్‌గాం పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా గట్టి చర్యలు తీసుకుంటామని, జూదం, మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టిసారించడంతో పాటు నాటుసారా తయారీ, అమ్మకాలు జరగకుండా జాగ్రత్తలు వహించడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు.

## పశువుల యజమానులకు నష్టపరిహారం అందజేత



ప్రజాపక్షం/ పెంచికల్‌పేట్ : పెంచికల్‌పేట్ రేంజ్ పరిధిలో ఇటీవల పెద్దపులి దాడిలో మరణించిన పశువుల యజమానులకు శుక్రవారం అటవీశాఖ అధికారులు నష్టపరిహారం అందజేశారు. గుండెపల్లికి చెందిన సిడం కిరణ్ రావు రూ. 20000, కమ్మర్గాంకు చెందిన విష్ణుకు రూ. 14000లను ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ అనిల్ కుమార్ చేతుల మీదుగా నష్టపరిహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓ అన్న, జగన్నోజ్ గౌడ్, ఎఫ్‌బిఒలు విజయలక్ష్మి, శ్రావణ్, లచ్చన్న, మహేష్ పాల్గొన్నారు.

## బాక్సింగ్‌లో అద్భుత ప్రదర్శన..

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :క్రీడా పాఠశాల(ఎస్.జీ.ఎఫ్) బాక్సింగ్ జోనల్ గురువారం మంచిరాల్లోని తెలంగాణ మోడల్ స్కూల్లో అండర్ 14,17,19 పోటీలు నిర్వహించారు.23 మంది క్రీడాకారులు తమ అద్భుతమైన ప్రదర్శన ప్రదర్శించి 9 బంగారు.పథకాలు ఏడు వెండి పథకాలు సాధించారు.బాలికలలో అండర్ 17కు ఏ.నికిత(4446) బరువులు,ఎస్.వనజ.(5760), బి శ్రావణి(6366),పి.అభినయ (5052), ఎన్.అక్షయ్(5457),ఆదేశ్ (6063), సిహెచ్ నక్షత్ర,(7580),పి.అభినయ(5052),అండ్ 19లో ఎం.రమ్యశ్రీ(4548),బి.స్నేహ బంగారు పథకాలు,ఆర్ అనన్య బరువు లు 43,సిహెచ్ అశ్విత(4648),ఎం.రిత్విత 52 54,జి రాఘని,ఏ.కీర్తన,బాలులలో ఎన్.కౌశల్ రెడ్డి,ఎస్.శౌర్యన్ రెడ్డి సిల్వర్ పథకాలు సాధించారని జిల్లా బాక్సింగ్ సెక్రటరీ చంద్రస్వామి తెలిపారు.వీరిని నిర్మల్ జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీకాంత్‌రెడ్డి ఎస్.జి.ఎఫ్ సెక్రటరీ రవీందర్ గౌడ్ అభినందించారు

# ప్రజాపాలన ఉత్సవాల కార్యక్రమం

... జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ప్రజాపక్షం/ఆసిఫాబాద్ : ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా ఈనెల 23న జిల్లాలో జరగనున్న ప్రత్యేక కార్యక్రమాన్ని అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరం కావస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారంటీలు అమలు జరుగుతున్నందున ప్రభుత్వం ఈనెల 19వ తేదీ నుండి డిసెంబర్ 7వ తేదీ వరకు ప్రజా పాలన విజయోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఈనెల 23వ తేదీ సాయంత్రం 4 గంటలకు జిల్లా కేంద్రంలోని జనకాపూర్‌లో గల తాటియా గార్డెన్స్‌లో నిర్వహించ తలపెట్టిన విజయోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ రాయితీ, లబ్దిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరా మహిళా శక్తి, ఉద్యోగాల కల్పన, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం వంటి పథకాలపై రాష్ట్రం నుండి వచ్చే అంతడుపుల నాగరాజుతో కూడిన 80 మంది సాంస్కృతిక కళాకారుల బృందంతో నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలిపారు.

## ఇంటినెంబర్లు, అనుమతులు రద్దు చేయాలి

ఎఐఎఫ్‌బి జిల్లా కార్యదర్శి బండారి శేఖర్



ప్రజాపక్షం/కొత్తపల్లి:కరీంనగర్ జిల్లా, కరీంనగర్ రూరల్ మండలంలోని నగునూర్ గ్రామంలో సీలింగ్ కేసులో ఉన్న సిసి నంబర్ 1052/జె/755 జివి సాధాశివారావు, సాంబశివరావు ఉన్న భూమిలో ఇచ్చిన ఇంటి నెంబర్ 11200 ను రద్దు చేయాలని ఏఐఎఫ్‌బి జిల్లా కార్యదర్శి బండారి శేఖర్ డిమాండ్ చేశారు. 2024 అక్టోబర్ 3న జిల్లా పంచాయతీ అధికారికి ఈ విషయమై ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. డిపివో ఆదేశాల మేరకు ఎంపివో జగన్‌మోహన్ రెడ్డి శుక్రవారం నగునూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో విచారణ జరిపారు. ఈ విచారణలో పాల్గొన్న ఏఐఎఫ్‌బి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ మాట్లాడుతూ నగునూర్ గ్రామ పంచాయతీ పరిధిలో సర్వే నెంబర్లు 383, 438, 439, 443, 549, 550, 581, 584, 542 లలో ఇంటి నెంబర్లు ఇచ్చిన వాటిని రద్దు చేయాలని, ఇంటి నెంబర్ 11100లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 1975 నుంచి నగునూర్ గ్రామంలోని పై సర్వే నెంబర్‌లపై సీలింగ్ కేసులు నడుస్తున్న ఇంటి నిర్మాణ అనుమతులు ఎందుకు ఇస్తున్నారని ప్రశ్నించారు. తక్షణమే ఇచ్చిన ఇంటి నెంబర్లు, రిజిస్ట్రేషన్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎఫ్‌బి పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బద్రి నేత, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, ఇంటి నిర్మాణ అనుమతులుతీసుకున్న చందు పాల్గొన్నారు.

## సిఎం సభ ముట్టడి

మద్దతు తెలిపిన పలు రాజకీయ పార్టీలు



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి: విద్యార్థుల ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని కరీంనగర్‌లో జరిగే సిఎం సభ ముట్టడికి బిసి సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్ ఆధ్వర్యంలో పలు రాజకీయ పార్టీల మద్దతు కోరారు. ఈ సంధర్భంగా వారు ప్రతిపక్ష నాయకులకు విద్యార్థుల సమస్యలు వివరిస్తూ గత 3 సంవత్సరాల నుంచి ఫీజు రీయంబర్స్‌మెంట్ విడుదల చేయడం లేదని, దీనివల్ల విద్యార్థులకు ఇబ్బంది కలుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వెంటనే ఫీజు బకాయిలు విడుదల చేసి విద్యార్థుల ఇబ్బందులు తొలగిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 10 నెలలు గడిచినా ఇప్పటికీ ఫీజు బకాయిలు విడుదల చేయడం లేదని తెలిపారు. మూసీ సుందరీకరణ చేస్తామని , ఇదీ, అదీ చేస్తామని చెప్పే ప్రభుత్వం విద్యార్థులను మాత్రం గాలికి వదిలేస్తోందన్నారు. అందుకే కరీంనగర్‌లో జరిగే సిఎం సభను బిసి సంక్షేమ సంఘం, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ముట్టడిస్తామని తెలిపారు. అందుకు పలు రాజకీయ పార్టీలు వారి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు హామీ ఇచ్చారని తెలిపారు.

## సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శిగా ముషం రమేష్ ఏకగ్రీవం




ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :ఈ నెల 19,20 తేదీల్లో సిపిఎం రాజన్న సిరిసిల్ల జిల్లా మహాసభలు నిర్వహించారు. ఈ మహాసభలో సిపిఎం రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శిగా ముషం రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ముశం రమేష్ మాట్లాడుతూ, రెండవసారి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎన్నుకున్నందుకు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలదుగుభాస్కర్ కి సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు టీ స్కైలాబ్ బాబు సిపిఎం పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా సిపిఎం సభ్యులందరికీ జిల్లా ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. రాబోయే కాలంలో జిల్లాలోని ప్రజా సమస్యలపై బడుగు బలహీన కార్మిక వర్గం కోసం వారి హక్కుల కోసం అలుపెరుగని పోరాటం నా వంతు బాధ్యతగా చేస్తానని అన్నారు. ఈ మహాసభ విజయవంతం కోసం. సహాయ సహకారాలు అందించినపట్టణ ప్రజలకు వాణిజ్య వ్యాపార వర్గాలకు మేధావులకు కార్మిక వర్గానికి పత్రికా మిత్రులందరికీ సిపిఎం జిల్లా కమిటీ పక్షాన ధన్యవాదాలు తెలిపారు.

## యువత క్రీడల్లో రాణించాలి

- యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు

రాజు రెబల్

ప్రజాపక్షం/రామగిరి : యువత క్రీడల్లో రాణించాలి అని యూత్ కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు రాజు కుమార్ రెబల్ అన్నారు. కమాన్ పూర్ మండలంలోని జూలపల్లిలో యువకులకు దుద్దిళ్ళ శ్రీపాదరావు జ్ఞాపకార్థం షటిల్ నెట్, బ్యాట్స్, కాక్ మరియు షటిల్ కిట్లను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రెబల్ రాజ్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ యువకులనుప్రోత్సహించేందుకు మంత్రి శ్రీధర్ బాబు మరియు శ్రీను బాబుల సహకారంతో చేయూతనివ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే యువతకు క్రికెట్ కిట్లు వీలైతే ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ యూత్ అధ్యక్షుడు చొప్పరి సంతోష్ ,సాయి, కిట్టు గౌడ్, శివాజీ యాదవ్, అజయ్, నిఖిల్, సందీప్, రఘు, వెంకటేష్, బన్నీ, అనిల్, భరత్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత దంత వైద్య శిబిరం




ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ శ్రీనునాయక్ వైద్య బృందంచే ఉచిత దంత వైద్యశిబిరం ప్రాథమిక పాఠశాల కోరట్‌పల్లి, మైలారంలలో ఏర్పాటు చేసినట్లు ప్రధానోపాధ్యాయులు రమేష్ తెలిపారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలలోని పిల్లలకు ఉచిత డెంటల్ చెకప్ చేయటంతో పాటు వారికి దంతాలను శుభ్రంగా ఎలా ఉంచుకోవాలనే అంశంపై అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో మైలారం స్పెషల్ అధికారి ధర్పల్లి మండల అధ్యక్షులు న్యావనంది గంగాధర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఆశ్రమ పిల్లలకు ల్యాప్ టాప్ అందజేత

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : చంద్రగిరి శ్రీనాథ్ జ్ఞాపకార్థం రామగుండం తబిత పిల్లల ఆశ్రమానికి శ్రీనాథ్ చెల్లి బావ మద్దెల సౌజన్య దినేష్ ల్యాప్ టాప్ అందజేశారు.అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ చంద్రగిరి శ్రీనాథ్ ఎంతోమంది నిరుపేదలకు,అనాథలకు,అభాగ్యులకు, నిరాశ్రయులకు, అన్నార్థులకు తన వంతు సహాయ సహకారాలు అందించే వాడని, అకస్మాత్తుగా శ్రీనాథ్ మృతి చెందడం బాధాకరమని, శ్రీనాథ్ కు తబిత ఆశ్రమ పిల్లలంటే ఎంతో ఇష్టమని కి: శే: చంద్రగిరి శ్రీనాథ్ జ్ఞాపకార్థం సందర్భంగా సుమారు 55 వేల విలువ గల ల్యాప్ టాప్ ఆశ్రమ పిల్లల సౌకర్యార్థం కొరకు అందజేయడం జరిగిందని,అనంతరం శ్రీనాథ్ చిత్రపటానికి పూలమాలవేసి ఒక నిమిషం మౌనం పాటించి పిల్లలందరికీ భోజనాలు ఏర్పాటు చేసి మరియు పండ్లు, కూల్డ్రింక్స్, స్వీట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో తబిత ఆశ్రమం నిర్వాహకులు భూక్య వీరేంద్రనాయక్, విమల పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదు కార్యక్రమం

ప్రజాపక్షం/ రామగిరి : రామగిరి మండలంలో సెంటినరీ కాలని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 202425 సంవత్సరానికి గాను చేయవలసిన కార్యక్రమాల గురించి లయన్స్ క్లబ్ రీజినల్ చైర్ పర్సన్ సంపత్ రావు ,జోన్ చైర్ పర్సన్ రాజేందర్ ఆధ్వర్యంలో చర్చించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సామాజిక సేవలో దేశంలోనే అగ్రగామిగా నిలుస్తూ, పేదవారికి సహాయం చేయడంలో ఎప్పుడు ముందుంటుందని, సామాజిక సేవలలో పాల్గొనేవారు సంప్రదించాలని అలాగే నూతన సభ్యత్వ నమోదు శుక్రవారం ప్రారంభించగా గుండ శ్రీనివాస్ , శ్రీపాద రావు , గొర్రె కొమురయ్య యాదవ్, బుదర్తి బుచ్చయ్య, ఆరెల్లి కొమురయ్య సభ్యత్వం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మొలుమూరి శ్రీనివాస్, కార్యదర్శి అబ్బు కేశవ రెడ్డి,డైరెక్టర్స్ గంట వెంకటరమణ రెడ్డి, డా.శరణ్య మారుతి యాదవ్,పెద్దపల్లి లయన్స్ సూర సమ్మయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల30న గోదావరి మహాహారతి

ప్రజాపక్షం / ధర్మపురి :ధర్మపురి పుణ్యక్షేత్రంలో ఈ నెల 30న నిర్వహించనున్న గోదావరి మహా హారతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యక్రమం రాష్ట్ర కో కన్వీనర్ దామెర రాంసుధాకర్ పిలుపునిచ్చారు. ధర్మపురిలోని శ్రీ లక్ష్మి నృసింహస్వామి దేవస్థానం ముందు శుక్రవారం గోదావరి మహాహారతి కార్యక్రమం యొక్క పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధర్మపురి పవిత్ర గోదావరిలో లోక కళ్యాణార్థం గత 13 సంవత్సరాల నుండి బిజెపి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని ప్రతి సంవత్సరం లాగా ఈసారి కూడా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 30న సాయంత్రం గోదావరి తీరంలోని మంగలిగడ్డ ఘాట్ వద్ద పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని భారీ ఎత్తున తరలిరావాలని కోరారు. అంతకుముందు గోదావరి మహాహారతి ప్రచార రథం, పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జ్యోతిష్య పౌరాణికులు బ్రహ్మశ్రీ పాలెపు భరత్ శర్మ, నాయకులు పిల్లి శ్రీనివాస్, సంగి నర్సయ్య, కస్తూరి రాజన్న, బెజ్జారపు లవన్ కుమార్, భాస్కర్, వైకుంఠం ఉన్నారు.

## విద్యుత్ వినియోగంపై రైతులకు అవగాహన



**ప్రజాపక్షం'/బోధన్:**విద్యుత్ శాఖ వారి పొలం బాట కార్యక్రమంలో భాగంగా బోధన్ పట్టణ నగర శివారులోని పసుపు వాగు ప్రాంతంలో రైతులకు విద్యుత్ వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విద్యుత్ శాఖ డీఈ ముక్తార్ హాజరై రైతులతో మాట్లాడుతూ పంట పొలాలలో రైతులు వ్యక్తి ప్రమాదాలకు గురి కాకుండా పలు సూచనలు ఇచ్చారు. ప్రతి ఒక్క రైతు పంట పొలాల్లో వినియోగించి విద్యుత్‌లో లోవేల్టేజ్ సమస్యలు నివారించేందుకు కేపాసిటర్లు అమర్చుకోవాలని సూచించారు. పొలంలో ఉపయోగించే మోటార్లు స్టార్టర్లు పీవీసీ పైపులు నాణ్యతతో కూడినవి మార్చుకోవాలని అన్నారు. విద్యుత్ సమస్యలు ఏవైనా తలెత్తితే సంబంధిత విద్యుత్ శాఖ అధికారికి సంప్రదించాలని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1992 కు కాల్ చేసి తెలియచేయాలని అన్నారు. కార్యక్రమంలో ఏడీఈ నగేష్ కుమార్, ఏఈ కృష్ణ, ఫోర్‌మెన్ గంగాధర్, లైన్ ఇన్స్‌స్పెక్టర్ జనార్ధన్, రవి, రైతులు పాల్గొన్నారు.

## ధాన్యం కేంద్రం పరిశీలించిన డిసిఒ

**ప్రజాపక్షం/బోధన్:**బోధన్ నియోజకవర్గంలోని సాలూర మం డలంలో శుక్రవారం జిల్లా డీసీఓ శ్రీనివాస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాను పరిశీలించారు. ఈ సందర్భంగా వరి ధాన్యం కొనుగోలు ను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం సోసైటీలోని రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పీఎసీఎస్ ఛైర్మన్ అల్లే జనార్ధన్, కార్యదర్శి బస్వంత్ రావ్ పాల్గొన్నారు.

## గోదాం నిర్మాణ స్థలానికై కలెక్టర్‌కు వినతి



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** పిట్లం వ్యవసాయమార్కెట్ కమిటి పరిధిలో గల మహ్మద్ నగర్ మండలంలో 50 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన నాబార్డ్ గోదాం, వ్యవసాయ మార్కెటింగ్ శిక్షణ కేంద్రం నిర్మించేందుకు 15 ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయించాలని పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ చీకోటి మనోజ్‌కుమార్ శుక్రవారం కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నిజాంసాగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్, మహ్మద్‌నగర్ అధ్యక్షుడు రవీంధర్‌రెడ్డి తదితరులున్నారు.

## జిఎం ఆఫీస్ పిట్ కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/ మందమర్రి :** మంచిర్యాల జిల్లాలోని మందమర్రి జిఎం కార్యాలయంలో ఎఐటియూసి ఆధ్వర్యంలో జిఎం ఆఫీస్ కమిటి సమావేశం శుక్రవారం ఎఐటియూసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్‌కుమార్‌లు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రసంగించారు. ఎఐటియూసి యూనియన్‌కు ఆకర్షితులై ఎఐటియూసి యూనియన్ నాయకులు సివి రమణ దుస్స శ్రీనివాస్‌తో పాటు పలువురుని సీతారామయ్య, రాజకుమార్‌లు యూనియన్‌లోకి కండువా కప్పి ఆహ్వానించారు. ఎఐటియూసిలో చేరిన వారికి సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈనెల 28న గుర్తింపు సంఘం స్ట్రక్చర్ సమావేశం కొత్తగూడెంలో జరగనున్నాయని ఈ సమావేశంలో కార్మిక సమస్యలపై యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తామన్నారు. అనంతరం ఫిట్ కార్యదర్శిగా చింతల సృజన గీతిక, సహాయ ఫిట్ కార్యదర్శిగా బొమ్మ శ్రీనివాస్‌లను జీఎం ఫిట్ కమిటిగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సెంట్రల్ ఖార్యదర్శి ఎండి అక్బర్ అలీ, బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, దాగం మల్లేష్, వైస్ ప్రెసిడెంట భీమనాథుని సుదర్శన్, కంది శ్రీనివాస్, ఇప్పకాయల లింగయ్య, పెద్దపల్లి బానయ్య, తదితరులు పాల్గొన్నారు.

## లగచర్ల గ్రామ గిరిజనుల అరెస్ట్‌పై ఖండన



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :**లగచర్ల గ్రామ గిరిజనుల అరెస్ట్‌లను తీవ్రంగా ఖండిస్తున్నామని అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ధర్పల్లి మండల కేంద్రంలో బంజారా నాయకులు కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో సల్పబండ తండా శంకర్‌నాయక్ మాట్లాడారు. కోడంగల్ నియోజకవర్గం లగచర్ల గ్రామంలో అధికారులపై దాడి జరిగిందని గిరిజనులను అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారన్నారు. లగచర్లలో తమపై దాడి జరగలేదని స్వయంగా కలెక్టరేట చెప్పారని, పోలీసులు రాత్రి సమయాల్లో వెళ్లి గిరిజనులను అరెస్ట్ చేయడం సరైన పద్ధతి కాదని విమర్శించారు. గిరిజనుల ఓట్లతో గెలిచిన ముఖ్యమంత్రి గిరిజనులను అరెస్ట్ చేయించి కేసులు నమోదు చేయడం సిగ్గు చేటన్నారు. బేషరత్తుగా అరెస్ట్ చేసిన గిరిజనులను తక్షణమే విడుదల చేయాలని, లేదంటే మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో పెద్ద ఎత్తున ఆందోళననిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఫార్మా కంపెనీ పేరుతో గిరిజనులకు ఉన్న కొద్దిపాటి భూమిని లాక్కోవాలని ప్రభుత్వం చూస్తుందని ఎట్టి పరిస్థితిలో భూములను ఇచ్చేప్రసక్తే లేదన్నారు. కార్యక్రమంలో శంకర్‌నాయక్, శివరామ్‌నాయక్, రమేష్, శ్రీరామ్‌నాయక్ గ్రామాల తండావాసులు పాల్గొన్నారు.

## ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలు రైతులకు మరిన్ని సేవలందించాలి

### కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజు



**ప్రజాపక్షం / బాన్సువాడ:**రైతు ఆగ్రో సేవా కేంద్రాలు రైతులను మరింత అభివృద్ధిలోకి తీసుకువచ్చే విధంగా తమ వంతు పాత్ర పోషించాలని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజు అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్యాలయంలో ఆగ్రోస్ సేవా కేంద్ర డీలర్లతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తుందని, రైతులకు సకాలంలో విత్తనాలు అందించడంతోపాటు రైతులు పండించిన పంటలను మద్దతు ధరతో కొనుగోలు చేస్తూ తెలంగాణ రైతాంగాన్ని దేశంలోనే ఆదర్శంగా ఉంచేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు కృషి చేస్తున్నారన్నారు. రైతును రాజు చేయడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్న ప్రభుత్వానికి ఆగ్రో సేవా కేంద్రాలు రైతులకు అండగా ఉంటూ పంటలకు సంబంధించిన సలహాలు సూచనలు తెలియజేసి వారిని చైతన్యపరిచే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఆగ్రోస్ ఎండి రాములు, జనరల్ మేనేజర్ యూనుస్, ఆగ్రోస్ డీలర్లు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గడపగడకూ బిజెపి సభ్యత్వ నమోదు

### పేయ్యల కుమార్



**ప్రజాపక్షం/ముత్తారం :** భారతీయ జనతా పార్టీ 2024 సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని జిల్లెల్లపల్లి, ఖమ్మంపల్లిలో మూడు పోలింగ్ బూత్ లలో 300 సభ్యత్వాలు పూర్తి చేయడం జరిగిందని పెయ్యల కుమార్ ఇంటింటికి తిరిగి సభ్యత్వ నమోదు చేయడం.ఈ కార్యక్రమంలో సభ్యత్వం తీసుకున్న అభ్యర్థుల నుండి విశేష స్పందన లభిస్తుంది సభ్యులుగా నమోదైన సభ్యులు మాట్లాడుతూ మాటిస్తే మరువని పార్టీ బిజెపి అని భారతదేశాన్ని అగ్రస్థానంలో తీసుకెళ్లేందుకు ప్రధాని నరేంద్ర మోడీ అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు.దేశంలో ప్రజా సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు బిజెపి ప్రభుత్వం ముందంజలో ఉంటుందన్నారు. భారతీయ జనతా పార్టీస్ఫూర్తి ప్రదాత సిద్ధాంతకర్త స్వర్గీయ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రవసించిన ఏకాత్మ మానవత సిద్ధాంతం సమాజంలో చిట్టచివర ఉన్న వ్యక్తికి ప్రభుత్వం తొలి ఫలాలు అందించాలనేది బిజెపి ప్రథమ ఆశయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పేయాల కుమార్,మడుపోజు వెంకట్రాజం, సిద్ధ నాగరాజు,చొప్పరీ సురేందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నేడు,రేపు ఓటర్ ప్రత్యేక నమోదు కార్యక్రమం

**ప్రజాపక్షం/ముత్తారం :** నేడు శనివారం, ఆదివారం ఓటర్ నమోదుపై ప్రత్యేక కార్యక్రమం ముత్తారం మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లోని పోలింగ్ బూత్ లెవెల్ ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తహశీల్దార్ సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు. బూత్ లెవెల్ అధికారులు శనివారం,అదివారం రెండు రోజుల పాటు ఓటరు ప్రత్యేక నమోదు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పోలింగ్ కేంద్రం వద్ద ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉండి, వచ్చిన ధరఖాస్తులు తీసుకుని పరిశీలన చేసి వివరాలు సంబంధిత బి ఎల్ ఓ లు సూపర్వైజర్ కు సమాచారం ఇవ్వాలని తాసిల్దార్ బిఎల్ఓ లకు ఆదేశాలు జారీ చేశారు.

## బ్యాగ్‌ల అందజేత

**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :**శ్రీరామ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జిల్లా వాస్తవ్యులు లండన్‌లో నివాసముంటున్న చింత భార్గవి ఉదయ్ కిరణ్ పెళ్లి రోజును కోటగల్లీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు శ్రీరామ స్వచ్ఛంద సంస్థ నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెళ్లి రోజు జ్ఞాపకార్థం 200 పై విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు శ్రీరామ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు శ్రీనివాస్ కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో చింత భార్గవి ఘనంగా సన్మానించామన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాంచందర్, గైక్వాడ్ ఉపాధ్యాయులు దయానంద్, సవిత, మమత, నందిని, సంతోష్, స్రవంతి, శ్రీరామ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సామూహిక కుంకుమార్చన

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :**మండలంలోని గోవింద్‌పల్లి గ్రామంలో శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మహిళలతో సామూహిక కుంకుమార్చన ఆలయం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. కుంకుమార్చనలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని విజయవంతం చేశారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గొల్ల రాజగణేష్, కర్రోల్ల శ్రీనివాస్, దొడ్డెనుక రాజేందర్, సంబేటి పెద్దనర్సయ్య, ఒడ్డెటి జలంధర్, చెరుకు నడ్పి గంగారాం గ్రామప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ చక్రాలకు పూజ పూర్వజన్మ సుకృతం...

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి:** శ్రీ చక్రాలకు కుంకుమ పూజ చేయడం మహిళ పూర్వజన్మ సుకృతమని పోలాసలోని 108 శ్రీ చక్ర సహిత లలితామాత ఆలయ ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య తెలిపారు. శ్రీ చక్రాలకు కేవలం మహిళలే పూజలు చేయాలని పురుషులకు అవకాశం లేదని పేర్కోన్నారు. జగిత్యాల రూరల్ మండలం పొలాస లలితమాత ఆలయంలో చెల్లం స్వరూప ఆధ్వర్యంలో శుక్రవారం సుహాసినులు 108 శ్రీ చక్రాలకు కుంకుమ పూజ, అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించి, లలితా సహస్రనామ పారాయణం గావించారు. అనంతరం అమ్మవారికి మహిళలు ఓడిబియ్యం సమర్పించారు. ఈ సందర్భంగా చెల్లం స్వరూప మాట్లాడుతూ ప్రతిరోజు ఆలయానికి వెళ్లి దైవదర్శనం చేసుకుని నియమ నిష్ఠలు పాటిస్తే ఆ కుటుంబాలను దేవుడు చల్లగా చూడడమే కాకుండా బాధలనుండి రక్షిస్తాడని అన్నారు. భక్తుల లలిత సహస్రనామ పారాయణంతో ఆలయంతో పాటు చుట్టుప్రక్కల ఆధ్యాత్మిక వాతావరణం నెలకొన్నది అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాంపట్టి సులోచన రవీంధర్, మహేంధర్, పెద్ది ఆశ్విని, వనజ, వుటూరి కల్యాణి, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు

## విద్యార్థుల్లో పఠనాసక్తి ఆసక్తిని పెంపొందించాలి



**ప్రజాపక్షం/ తిర్యాణి :** విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించాలని తిర్యాణి మండల విద్యాధికారి కె. అంజయ్య పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని భీమారం మండల పరిషత్ పాఠశాలలో రూమ్ టూ రీడ్ స్వచ్ఛంద సంస్థ, జిల్లా విద్యాశాఖ సహకారంతో ఏర్పాటు చేసిన మోడల్ గ్రంథాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు పుస్తకాలు చదవడం ద్వారా వచ్చే ప్రయోజనాలను వివరించారు. లైబ్రరీ పీడియల్‌లో పిల్లల చేత పఠ కృత్యములు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ గ్రంథాలయంలో సుమారు 700 వరకు కథల పుస్తకాలు తెలుగు, ఇంగ్లీషు, గొండి, కొలామి భాషలలో ఉన్నాయని అలాగే పుస్తకాలు అమర్చుకోవడానికి బీరువాలు, కార్పెట్, జూట్ బాగ్స్, చిత్రలేఖనం చేయడానికి మెటిరియల్, పిన్‌ఆఫ్ బోర్డులు అందజేసిన రూమ్ టూ రీడ్ స్వచ్ఛంద సంస్థకి, సహకారం అందించిన యూఎస్ఎయిడికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్, ఉపాధ్యాయులు తిరుమలేశ్వరి, మండల ఎంఆర్‌సి సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.